క్లుప్తంగా

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

హాలియా : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హాలియా మున్సిపల్ కమిషనర్ కందిమళ్ల వీరారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జీఓ నంబర్ 25ప్రకారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులు గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈనెల 8వ తేదీ నుంచి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని, 10వ తేదీ వరకు సాయంత్రం ఐదు గంటలలోగా మున్సిపల్ కార్యాలయంలో తమ దరఖాస్తు ఫారాలను అందజేయాలని కోరారు.

నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా నాగరాజు

త్రిపురారం : నాగార్జునసాగర్ నియోజకవర్గ పెరక కుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా మండలంలోని బెజ్జికల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఇండ్ల నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం మండలకేంద్రంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్తినేని శ్యాం సుందర్ అధ్యక్షతన నియాకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంకతి సత్యనారాయణ, కొనకంచి వీరభద్రయ్య, కొనకంచి లింగయ్య, మైలారిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆడపిల్లల అక్షరాస్యత వందశాతం ఉండాలి

నిడమనూరు : ఆడపిల్లల అక్షరాస్యత వందశాతం ఉండాల్సిన అవసరం ఉందని కేసీఆర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కంచర్ల చంద్రశేఖరరెడ్డి అన్నారు. మండలంలోని రాజన్నగూడెంలో మంగళవారం జెడ్పీహెచ్ పాఠశాలకు చెందిన 6–10 తరగతి బాలికలకు స్కూల్ బ్యాగ్‌లు, స్టడీ మెటీరియల్ అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి, వైస్ ఎంపీపీ బైరెడ్డి వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు సైదిరెడ్డి, రామారావు, యాదయ్య, సింహాద్రి, గణేష్, సరిత, వెంకటేశ్వర్లు, రాజశేఖర్‌రెడ్డి, ఫైసల్ అలీ తదితరులు పాల్గొన్నారు.

డాహిల్ స్కూల్‌లో ఉచిత వైద్యశిబిరం


విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్యులు

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని రెడ్డికాలనీలోని డాహిల్ హైస్కూల్‌లో కిమ్స్ ఆస్పత్రి ప్రముఖ వెన్నముఖ సర్జన్‌డాక్టర్ హిమాన్స్ ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఆరోగ్యంపై తీసుకునే జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సాయి శ్రీనివాస్, ప్రిన్సిపల్ శ్రీకాంత్‌బాబు, కిమ్స్ హాస్పిటల్ మేనేజర్ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

మిర్యాలగూడ టౌన్ : తెలుగు రాష్ట్రాల బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ 2023 పోటీల్లో మిర్యాలగూడ పట్టణానికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు కోచ్ మారబోయిన రామకృష్ణ మంగళవారం రాత్రి విలేకరులకు తెలిపారు. ఈ పోటీలను ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా కేంద్రంలో గుజ్జుల సుధాకర్‌రెడ్డి మెమొరియల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన టి. అన్విత్‌ని హాల్‌రెడ్డి విజేతగా నిలిచాడు. అదే విధంగా అండర్–13 బాలుర డబుల్స్ మిక్స్‌డ్ విభాగంలో టి. అక్షిత్‌రెడ్డి ప్రతిభను కనబరిచి తృతీయ స్థానంలో నిలిచాడు. ఆయా రాష్ట్రాల నుంచి 500మంది క్రీడాకారులు హాజరు అయ్యారు. ఈ పోటీల్లో ప్రతిభను కనబరిచిన బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు నవీన్ విద్యార్థులను అభినందించారు.

దరఖాస్తు గడువు పెంచాలి

మిర్యాలగూడ టౌన్ : గృహలక్ష్మి పథక దరఖాస్తుల గడువును మరో పది రోజుల పాటు పెంచాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అధికారులను కోరారు. మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయానికి భారీగా తరలివచ్చిన లబ్ధిదారులతో మాట్లాడారు. ఆయన వెంట సీపీఐ నాయకులు అంజన పల్లి రామలింగయ్య, దాసర్ల దుర్గమ్మ, షర్ఫుద్దీన్, వెంకన్న, వైష్ణవి, అన సూర్య, గోవిందా, నాగులు పాల్గొన్నారు.

వేములపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు చేసుకునేందుకు మూడు రోజులు గడువు ఇవ్వడం బాధాకరమని టీపీసీసీ మెంబర్ చిరుమర్రి కృష్ణయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కాంతారెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు వెంకన్న, నాయుల గురవయ్య, వినోద్ పాల్గొన్నారు.

ఆదాయం ఉన్నా.. వసతులు కరువు

- కొండమల్లేపల్లి ఆర్టీసీ బస్టాండులో సౌకర్యాలు నిల్
- నీటి వసతి లేక కంపుకొడుతున్న మరుగుదొడ్లు
- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు


కొండమల్లేపల్లి ఆర్టీసీ బస్టాండు


నీటి వసతిలేక నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్డి

కొండమల్లేపల్లి : స్థానిక బస్టాండ్‌లలో కనీస సౌకర్యాలు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదాయం ఉన్నా కనీస వసతులు కల్పించడంలో ఆర్టీసీ యాజమాన్యం విఫలమైంది. తాగునీటి వసతి, మరుగుదొడ్లలో నీరురాక వినియోగంలో లేదు. దీంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. బస్టాండ్ లలో ఉన్న షాపుల నుంచి ఆదాయం ఉన్న వసతులు మాత్రం కల్పించడం లేదు.

నిర్వహణ లోపం..

కొండమల్లేపల్లి మండల కేంద్రం నాలుగు రోడ్ల కూడలి రావడంతో నిత్యం రద్దీగా ఉంటుంది. మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండుకు ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ బస్టాండులో సుమారు 15షాపులకు పైబడి అద్దెకు ఇచ్చారు. అలాగే పాత ఆర్టీసీ కాంప్లెక్స్‌లో సుమారు 21 షాపులు అద్దెకు ఇచ్చారు. మొత్తానికి నెలకు రూ.4లక్షల పైచిలుకు ఆదాయం ఆర్టీసీకి చేరుతుంది. అయితే ఇంత ఆదాయం ఉన్నప్పటికీ బస్టాండు నిర్వహణలో విఫలం చెందారు. తాగునీరు కోసం ఏర్పాటు చేసిన కులాయిలో సాధారణ బోరు నీరు పెట్టి చేతులు దులుపుకున్నారు. ఆ నీళ్లు తాగిన ప్రయాణికులు ఉప్పుగా ఉండడంతో వాంతులు చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయని కొంత మంది తెలిపారు. షాపుల్లో అమ్ముతున్న ఒక్కో వాటర్ బాటిల్‌కు అదనంగా రూ.5 వసూలు చేస్తున్నారు. ఇలా ప్రయాణికులు ప్రయాణ ప్రాంగణంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఆధునీకరణ పనులు చేయించినా..

కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి బస్టాండు ఆవరణలో మూత్ర విసర్జన చేయకుండా శుభ్రం చేయించి ఫెన్సింగ్ వేయించారు. బస్టాండుకు నూతనంగా రంగులు వేయించి విద్యుద్ధీకరణ పనులను తన సొంత ఖర్చులతో చేయించారు. ఈ విధంగా నవీకరించిన ఈ బస్టాండును సక్రమంగా మెయింటనెన్స్ చేయకుండా ఆర్టీసీ అధికారులు గాలికి వదిలేయడం వల్ల మళ్లీ యథావిధి స్థానానికి వచ్చింది. బస్టాండు ఆవరణలో ఉన్న బోరు మోటారు కూడా రిపేరు ఉండడంతో నీళ్లు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాటిని రిపేర్ చేయించే పరిస్థితి లేకపోవడం గమనార్హం. మరుగుదొడ్లను శుభ్రం చేసే వ్యక్తి పక్కనున్న ఇళ్ల నుంచి నీటిని తీసుకొచ్చి మరుగుదొడ్డిని శుభ్రం చేసే పరిస్థితి ఉంది. ఈ విషయంపై డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్‌కుమార్ వివరణ కోరగా .. ఆర్టీసీకి వచ్చే ఆదాయం మీకు ఎందుకని, మరుగుదొడ్లు కేవలం ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్ల కోసం మాత్రమే ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ మొత్తం చెత్త దుర్గంధంతో ఉందని, ముందుగా మీ విలేకరులు అది చూసుకోవాలంటూ పొంతన లేని సమాధానం ఇచ్చాడు. దుర్గంధం వస్తుందని అడిగినప్పుడు మరుగుదొడ్ల నిర్వహణ చాలా శుభ్రంగా ఉందని, నీటి కొరత వల్ల ఒకట్రెండు రోజులు ఇబ్బందులు పడిన మాట వాస్తవమని తెలిపారు.

మరుగుదొడ్డి వినియోగించే పరిస్థితి లేదు



కొండమల్లేపల్లి బస్టాండులోని మరుగుదొడ్డిని వాడే పరిస్థితి లేదు. నీరు లేక పోవడంతో భరించలేని కంపుకొడుతోంది. ఆర్టీసీ అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదు.. ఇలా అయితే ఆర్టీసీ బస్టాండుకు ప్రయాణికులు రాకపోవచ్చు.

– రమావత్ చిరంజీవి, అంగడిపేట, పీఏపల్లి మండలం

బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుంది

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్


ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

చింతపల్లి : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించనుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని పాలెంతండాకు చెందిన 60 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో పరుగులు పెడుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి యావత్ ప్రజానీకం బీఆర్ఎస్ వైపు చూస్తున్నారన్నారు. దేశ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో శంకర్, రామోజీ, పరమేష్, బద్రి, శ్రీను, గోపాల్, శ్రీధర్, నరేశ్, సుధాకర్, రవితేజ, లచ్చిరాం, గోప్య తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, గోపిడి కిష్టారెడ్డి, గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఉజ్జిని నరేందర్‌రావు, ముద్దం జోగయ్య పాల్గొన్నారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

గుర్రంపోడు : దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని కాల్వపల్లి గ్రామంలోని రాముదాదా దేవుడిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. స్వామికి నైవేద్యం సమర్పించారు. ఆయన వెంట పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం వస్తే ఆశీర్వదించండి


మాట్లాడుతున్న దేవేందర్‌నాయక్

చందంపేట : ఎమ్మెల్యే అభ్యర్థిగా తను అవకాశం వస్తే ఆశీర్వదించాలని బీఆర్ఎస్ నాయకుడు, దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ కోరారు. తన అనుచరులతో చందంపేట మండలంలోని తెల్దేవర్‌పల్లి గ్రామంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ బిక్కునాయక్, నాయకులు లక్ష్మణ్‌నాయక్ తదితరులు మాట్లాడుతూ పార్టీ అదిష్టానం దేవరకొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా వడ్త్య దేవేందర్‌నాయక్‌ను ప్రకటిస్తే తామందరం ఐక్యమత్యంతో దేవేందర్‌నాయక్ గెలుపునకు కృషి చేస్తామన్నారు. అనంతరం దేవేందర్‌నాయక్ మాట్లాడుతూ తనకు అవకాశం ఇస్తే మీరందరూ తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ సమావేశంలో సర్పంచ్ పాపానాయక్, నాయకులు లాల్‌సింగ్, వీరారెడ్డి, సుక్కునాయక్, దేవరకొండ ఎంపిపి జాన్‌యాదవ్, శిరందాసు కృష్ణయ్య, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి


హాలియాలో మహాధర్నా కరపత్రాలను ఉపాధ్యాయ సంఘం నేతలు

హాలియా : ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు, ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్లతో పాటు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం యూఎస్‌పీసీ కమిటీ ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించనున్న మహాధర్నా కరపత్రాలను మంగళవారం పట్టణంలోని ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కేంద్రం వద్ద మండల ఎంఈఓ బాలునాయక్, ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ చినపాక వెంకటేశం, జిల్లా కార్యదర్శి రాచమల్ల రమాదేవీ, సీనియర్ యూటీఎఫ్ సభ్యులు కోడుమూరి వెంకట్రాంరెడ్డి, బాణాల వెంకటేశంతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. . కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ అనుముల మండల అధ్యక్షుడు మన్నెం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు మచ్చ సునిత, కట్ట మధు, కోశాధికారి సలికంటి ప్రతాప్, నూకబత్తిన సురేష్, షరీఫ్, లలిత తదితరులు ఉన్నారు.

చింతపల్లి : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆగస్టు 12న జిల్లా కేంద్రంలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కోట్ల యాదగిరి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ నాయకులు చిన వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, వెంకన్న, యామిని, వాస్, సునీల్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా నాయకులు వడ్త్య రాజు, ఎరనాగుల సైదులు అన్నారు. ఈనెల 12న జిల్లా కేంద్రాల్లో నిర్వహించే ధర్నా, ర్యాలీల గోడపత్రాలను మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో ఆ సంఘం నాయకులతో కలిపి ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం చేస్తూనే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మోతీలాల్, శ్రీదేవి, యాదగిరి, విజయలక్ష్మీ, అరుణ, అరుణాకుమారి, బిందు, కుమారి, జానీబేగం, శైలజ, నర్సింహారావు, నాగేందర్ పాల్గొన్నారు.

పెంచిన మెస్ చార్జీలను అమలు చేయాలి

హాలియా : రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచుతున్నామని ఇటీవల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించారని పెంచిన మెస్ చార్జీలను వెంటనే అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ సాగర్ నియోజకవర్గ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్ అన్నారు. పెంచిన మెస్ చార్జీలను అమలు చేయాలని కోరుతూ మంగళవారం హాలియా పట్టణంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సభ్యులు ఆలేటి చందు, ఖమ్మంపాటి సాయి, దోసపాటి నవీన్, అరవింద్, హనుమంతు, కృష్ణ, జగన్ తదితరులు ఉన్నారు.

బుసిరెడ్డి ఫౌండేషన్ సేవలు అభినందనీయం


కొంపల్లిలో మహిళా కూలీలకు బ్యాగులు అందజేస్తున్న వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : నిరుపేదలకు, నిరుపేద కుటుంబాలకు బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి అన్నారు. బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని కొంపల్లి గ్రామంలోని మహిళా కూలీలకు ఆయన బ్యాగులు అందజేసి మాట్లాడారు. పేదల కోసం నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. క్యారీ బ్యాగులు తమకు ఎంతగానో ఉపయోగపడతాయని కూలీలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల వెంకటేశ్వర్లు, మొగళానా, పెద సైదయ్య, రామచంద్రం, రమణ, నాగలక్ష్మీ, ముత్యాలమ్మ, అలివేలు, మంగమ్మ, సైదమ్మ,పద్మ, జ్యోతి, పుష్ప, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

దేశ వ్యాప్త ఆందోళనను జయప్రదం చేయాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

కొండమల్లేపల్లి : కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 9, 10 తేదీల్లో నిర్వహించనున్న దేశ వ్యాప్త ఆందోళనలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మహా ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 9న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా, 10న డివిజన్ కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఆర్. సోమ్లానాయక్, ఆకులపల్లి వెంకటయ్య, శంకర్, చందు, ధన, కిషన్, బాలు, హతిరాం, శ్రీను, నందు, ఆర్.శంకర్, పత్య, వెంకటయ్య, శేఖర్, యాదయ్య, కిషన్, రమేష్, రాము పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో 'ఆరోగ్యలక్ష్మి' భోజనాలు


అడవిదేవులపల్లి : భోజనం చేస్తున్న గర్భిణులు

అడవిదేవులపల్లి : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో మంగళవారం గర్భిణులకు ఆరోగ్య పరీక్షలను డాక్టర్ ఉపేందర్ నిర్వహించారు. అనంతరం ఐసీడీఎస్ సీడీపీఓ మమత ఆదేశాల మేరకు అంగన్‌వాడీల ఆధ్వర్యంలో గర్భిణులకు ఆరోగ్యలక్ష్మి పథకం కింద భోజనాలు పెట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉపేందర్ ఆరోగ్య పరీక్షలను నిర్వహించి రక్తహీనత ఉన్న గర్భిణులకు ఇంజక్షన్, ఐరన్ సుక్రోజ్ బాటిల్ తదితర వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణిలతో పాటు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

నిడమనూరు : వైద్యపరీక్షలకు హాజరయ్యే గర్భినులు, బాలింతలకు మధ్యాహ్న భోజనం అందిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సైదాబేగం తెలిపారు. మండల కేంద్రంలో పీహెచ్‌సీ వద్దనే మధ్యాహ్నభోజనం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి మంగళవారం, శుక్రవారం పీహెచ్‌సీ వద్దకు వైద్య పరీక్షలకు వచ్చే గర్భిణులు, బాలింతలకు మెనూ ప్రకారం భోజనం అందించనున్నట్లు తెలిపారు. మంగళవారం మండలంలోని గుంటిపల్లి, జంగాల వారిగూడెం, నందికొండవారిగూడెం, నర్సింహుల గూడెం, నిడమనూరు, వేంపాడ్, ముకుందాపురం గ్రామాల నుంచి ఆరోగ్య పరీక్షలకు వారు హాజరయ్యారని తెలిపారు. వారికి తల్లిపాల ప్రాధాన్యం గురించి వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాదవ్‌కుమార్, సూపర్ వైజర్ రాజరాజేశ్వరి, నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో గర్భిణులకు వైద్య పరీక్షలు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలం అలగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాల్లో గర్భిణులకు డాక్టర్ మెయినోద్దీన్ వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ మమత, సూపర్‌వైజర్‌లు రాధిక, నజీమాబేగం, సుశీల, రేవతి, హెల్త్ సుపర్‌వైజర్ విజయ, మంగమ్మ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు, పిల్లలతల్లులు పాల్గొన్నారు.

కంపోస్టు షెడ్లలో ఎరువుల తయారీ


సేంద్రియ ఎరువు తయారు చేస్తున్న కూలీలు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండల వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీల్లోని కంపోస్టు షెడ్లలో సేంద్రియ ఎరువులను తయారు చేయాలని లేని పక్షంలో చర్యలు తప్పవని ఎంపీఓ సకినాల పద్మ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన 'నిరుపయోగంగా కంపోస్టు షెడ్లు' అనే కథనానికి అధికారులు స్పందించారు. సేంద్రియ ఎరువులను తయారు చేయాలని ఎంపీ ఓ పద్మ పంచాయితీ అధికారులను ఆదేశించడంతో మంగళవారం మండలంలోని యల్లాపురం గ్రామపంచాయతీ కంపోస్టు షెడ్డులో ఎరువుల తయారీని ప్రారంభించి మాట్లాడారు. సేంద్రియ ఎరువుల ద్వారా గ్రామపంచాయతీలకు ఆదాయం రావడంతో పాటు, రైతులకు ఎంతనాగో ఉపయోగపడుతుందని తెలిపారు. అన్ని గ్రామాల్లో నిరంతరం ఈ కార్యక్రమం చేపడతామని అన్నారు.

హాలియా వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి


మాట్లాడుతున్న జవ్వాజి వెంకటేశం

హాలియా : వ్యవసాయ మార్కెట్ పాలకమండలి సభ్యుల సహకారంతో హాలియా మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన మార్కెట్ కమిటీ సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ అభివృద్ధికి తీసుకోవాల్సిన పలు అంశాలపై పాలక మండలి సభ్యులతో చర్చించి తీర్మానం చేశారు. అలాగే వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు గద్దర్ చిత్రపటం వద్ద ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, పాక్స్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సురభి రాంబాబు, బూడిద హరికృష్ణ, పగిడిమర్రి మరియమ్మ, ఉడ్తూరి శ్రీనివాస్‌రెడ్డి, పాదిల శ్రీనివాస్, రాజేష్ నాయక్, పోషం శ్రీనివాస్ గౌడ్, హరిసింగ్, చందర్‌నాయక్, మార్కెట్ కమిటీ కార్యదర్శి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

తొలిమెట్టు శిక్షణను వినియోగించుకోవాలి


మాట్లాడుతున్న ఎంఈఓ తరి రాము

గుర్రంపోడు : తొలిమెట్టు శిక్షణా తరగతుల్లో ఉపాధ్యాయులు నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అమలు చేసి విద్యార్థుల్లో భాషా ప్రమాణాలు పెంపొందించాలని మండల విద్యాధికారి తరిరాము అన్నారు. మంగళవారం మండలలలోని కొప్పోలు జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి ఉపాధ్యాయ శిక్షణ తరగతులు ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల తొలిమెట్టు నోడల్ అధికారి సిహెచ్ వెంకట్రామ్‌రెడ్డి, శ్రీనయాచారి, ఎంఐఎస్ కోర్డినేటర్ ఇటికాల రమేష్, ఆర్పీలు పాల్గొన్నారు.

తహసీల్దార్ జయశ్రీకి సన్మానం

త్రిపురారం : సాధారణ ఎన్నికల నేపథ్యంలో త్రిపురారం మండల నూతన తహసీల్దార్‌గా జయశ్రీ ఇటీవల బాధ్యతలు చేపట్టారు. దీంతో మంగళవారం బీఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు మాధా దనలక్ష్మి వెంకటేశ్వర్లు తహసీల్దార్ జయశ్రీని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. ఆమె వెంట మహిళ బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పులిచర్లను మండలంగా ఏర్పాటు చేయాలి


పులిచర్లలో రాస్తారోకో చేస్తున్న అఖిల పక్ష నాయకులు

పెద్దవూర : మండలంలోని పులిచర్ల గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేసేదాకా నేటి నుంచి నిరవధిక సమ్మె చేపడుతామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దేవసాని శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో 12 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అఖిల పక్ష నాయకులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. మంగళవారం మండలంలోని పులిచర్ల గ్రామంలో భవిష్యత్ ఉద్యమ కార్యచరణపై 12మంది సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అఖిలపక్షాల ముఖ్య నాయకులు రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలానికి కావాల్సిన అన్ని మౌలిక వసతులు పులిచర్ల గ్రామంలో ఉన్నాయన్నారు. మండలంలోని కోమటికుంటతండా, ఊట్లపల్లి, గేమ్యానాయక్‌తండా, పులిచర్ల, పర్వేదుల, జయరాంతండాలతో పాటు పీఏపల్లి మండలం నంభాపురం, పెద్దగట్టు, వద్దిపట్ల, పెద్ద గుమ్మడం గ్రామ పంచాయతీలతో నూతన మండలాన్ని ఏర్పాటు చేయవచ్చునని అన్నారు. ఈ జీపీల ప్రజలు పెద్దవూర, పీఏపల్లి మండల కేంద్రాలకు వెళ్లాలంటే 10 నుంచి 18 కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుందని పేర్కొన్నారు. గతంలో పులిచర్లను మండలంగా ఏర్పాటు చేయాలని నిరవధిక సమ్మె చేపట్టినట్లు గుర్తు చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు దండ మనోహర్‌రెడ్డి, శంకర్‌నాయక్, అరుణ, సైదమ్మనాగయ్య, నరేష్, నరేందర్, సతీష్, ఎంపీటీసీలు దేవసాని లక్ష్మమ్మపుల్లారెడ్డి, ఆర్ఎస్ఎస్ మండల అధ్యక్షుడు గజ్జెల లింగారెడ్డి, రవినాయక్, బాలాజీ, వెంకటయ్య, సత్యనారాయణ, కృష్ణ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పాల్వాయిని మండలంగా ప్రకటించాలి

గుర్రంపోడు : పాల్వాయి గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని, లేదా కనీసం గుడపల్లి మండలంలోనన్న కలపాలని కోరుతూ గ్రామస్తులు సంతకాల సేకరణ చేపడుతున్నారు. ఐదుకిలోమీటర్ల దూరంలో ఉన్న గుడిపల్లి, మల్లేపల్లి మండలాల్లో ఏపి మండలంలో కలిపినా తమకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. 15 కిలోమీటర్ల దూరం లోని గుర్రంపోడు మండలకేంద్రానికి చేరుకోవాలంటే ఇబ్బందిగా ఉందన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

వేములపల్లి : మండలంలోని సల్కునూరు గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు కట్టా ఎల్లారెడ్డి మంగళవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఎల్లారెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, నాయకులు వడ్డెగాని సైదులు, సంపత్, వేణు, భిక్షం, శ్రవణ్ పాల్గొన్నారు.

తల్లిపాలే.. బిడ్డకు ఆరోగ్యం

తిరుమలగిరి(నాగార్జునసాగర్): తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యమని, బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలని అల్వాల సర్పంచ్ పెంకీసు పాపిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అల్వాల అంగన్‌వాడి కేంద్రం-2లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెంకీసు పాపిరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ విజయకుమారి, రేణుక, పద్మ,జ్యోతి పాల్గొన్నారు.

బాధితురాలికి పరామర్శ

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని వడ్డెరగూడెంలో మంగళవారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో ముత్తమ్మ ఇల్లు దగద్ధమైంది. దీంతో ఆమె ఇంట్లోని సామగ్రితో పాటు బియ్యం, దుస్తులు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న స్థానిక వార్డు కౌన్సిలర్ నాగలక్ష్మి సంఘటన స్థలానికి వెళ్లి వివరాలను ముత్తమ్మ అడిగి తెలుసుకుంది. తన వంతు సహాయ సహకారాన్ని అందిస్తానని అన్నారు. ఆమె వెంట సీపీఎం నాయకులు ఎర్ర కృష్ణ, శివరాజుల, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

జహీరుద్దీన్ అలీఖాన్ మృతి తీరని లోటు

మిర్యాలగూడ అర్బన్ : సియాసత్ ఉర్దూ డైలీ మేనేజింగ్ ఎడిటర్ జహీరుద్దీన్ అలీఖాన్ మృతి జర్నలిస్టు లోకానికి తీరని లోటు అని మిర్యాలగూడ జర్నలిస్టులు అన్నారు. ఆయన మృతికి సంతాపంగా మిర్యాలగూడ జర్నలిస్టుల ఆధ్వర్యంలో మంగళవారం ప్రెస్‌క్లబ్ వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించి, ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఖాజా హమీదుద్దీన్, అస్లాం, మహేష్, మనోజ్, నరెందర్‌రెడ్డి, అయ్యూబ్, రామకృష్ణ, యాదగిరి, సునీల్, జయరాజు, నాగేందర్, ఉన్నారు.

సమావేశాన్ని విజయవంతం చేయాలి

పెద్దవూర : నేడు హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నియోజకవర్గ మైనార్టీ నాయకుల సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ అబ్బాస్ కోరారు. ఈ సమావేశంలో మండల కో–ఆప్షన్ సభ్యుడు ఎస్‌కే బషీర్ పాల్గొన్నారు.

నేడు హనుమాన్ శక్తి జాగరణ సమితి సమావేశం

కొండమల్లేపల్లి : హనుమాన్ శక్తి జాగరణ సమితి సమావేశం బుధవారం దేవరకొండ పట్టణంలోని తుల్చమ్మకుంట వద్ద ఉన్న శ్రీ హనుమాన్ దేవాలయంలో నిర్వహించనున్నట్లు యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల పరమేశ్ గురుస్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జయరాం గురుస్వామి, మురళి గురుస్వామి హాజరవుతున్నట్లు తెలిపారు.

పాఠశాలలో యువత శ్రమదానం

మాడుగులపల్లి: మండల కేంద్రానికి చెందిన యువసేన యూత్ సభ్యులు మంగళవారం స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో శ్రమదానం చేశారు. ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించి ఊడ్చి శుభ్రం చేశారు. సామాజిక బాధ్యతగా యువత, విద్యావంతులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని వారు సూచించారు. కార్యక్రమంలో వెంకన్న, గురుస్వామి, కరుణాకర్, అనిల్, రంజిత్ పాల్గొన్నారు.